
మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు

మన్మోహన్‌సింగ్‌కు మున్సిపల్ కౌన్సిల్ నివాళి

జనగామ, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ) : మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మృతికి జనగామ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు నివాళులర్పించారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని చైర్‌పర్సన్ పోకల జమున అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ హరిశ్చంద్రగుప్త మాట్లాడుతూ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన సమయంలో డాక్టర్ మన్మోహన్‌సింగ్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలు దేశాన్ని పురోగతిలోకి తీసుకెళ్లాయన్నారు. ఆర్‌బీఐ గవర్నర్‌గా, కేంద్ర ఆర్థికశాఖ మంత్రిగా దేశానికి ఎంతో సేవలందించారని కొనియాడారు. కౌన్సిలర్లు పేర్ని స్వరూప, జక్కుల అనిత మాట్లాడుతూ ప్రధానిగా మన్మోహన్‌సింగ్ ఎనలేని సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఉడుగల శ్రీలత, పాండు, సుమలత, మల్లిగారి చంద్రకళ, విష్ణువర్ధన్, బండ పద్మ, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, రాంచందర్, కమలమ్మ, సుధ, వాంకుడోత్ అనిత, జూకంటి లక్ష్మి, బొట్ల శ్రీనివాస్, మసియోద్దీన్, వంగాల కల్యాణి, మేనేజర్ రాములు, మధు తదిరులు పాల్గొన్నారు.

పెయింటర్స్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక

బచ్చన్నపేట, డిసెంబర్ 30 : పెయింటర్స్ అసోసియేషన్ మండల కమిటీని సోమవారం జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జేరిపోతుల మల్లేశం, ఉపాధ్యక్షుడిగా కడప రాజు, ప్రధాన కార్యదర్శిగా నర్సింగరావు, కోశాధికారిగా అంజయ్య, బుక్ కీపర్‌గా నరేశ్, సభ్యులుగా మహేశ్, మధు, ప్రవీణ్, దినేశ్, మనోహర్, ప్రశాంత్, రమేశ్, పాషా, భిక్షపతి, కుమార్‌ను ఎన్నుకున్నారు.

కొనసాగుతున్నసమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

బోనాలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 30 : సమగ్ర శిక్ష ఉద్యోగులను (ఎస్ఎస్ఏ) రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 21వ రోజుకు చేరాయి. సోమవారం దీక్ష శిబిరం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఎస్ఎస్ఏ ఉద్యోగులు బోనాల జాతర నిర్వహించారు. పోతరాజుల వేషధారణతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని సూచించారు. పే స్కేల్ వర్తింపజేసి వెట్టిచాకిరి నుంచి విముక్తి కల్పించాలని వారు కోరారు. ఎన్నికలకు ముందు సీఎం రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రమేశ్, ప్రధాన కార్యదర్శి బైరగోని దయాకర్ గౌడ్, కరుణాకర్, సుకన్య, మాధవి, రజిత, రవీందర్, లాల్, హరిప్రసాద్, నరేశ్, రమేశ్, రాణి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

బాక్సింగ్ పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ


కావ్యను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీకాంత్

జఫర్‌గఢ్, డిసెంబర్ 30 : హనుమకొండలో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో మండల కేంద్రంలోని ఆదర్శ కళాశాల విద్యార్థిని కే కావ్య ప్రతిభ చూపింది. అండర్-19 బాల బాలికల బాక్సింగ్ పోటీల్లో 49 కిలోల కేటగిరీలో రాష్ట్ర స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించింది.. ఈ సందర్భంగా ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీకాంత్ విద్యార్థినిని అభినందించారు. జాతీయస్థాయిలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు బీ రాజు, ఏ శ్రీనాథ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్ఈడీ సిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623
WANTED
jobs Apply Now!
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338992-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలి

- అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్
- ప్రజావాణి'లో 69 మంది నుంచి అర్జీల స్వీకరణ

ప్రజావాణిలో అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

జనగామ చౌరస్తా, డిసెంబర్ 30 : ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అన్నారు. 'ప్రజావాణి'లో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్నతో కలిసి అదనపు కలెక్టర్ 69 మంది అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. దేవరుప్పుల మండలం చౌడూరుకు చెందిన ఇనుముల నర్సయ్య తన తండ్రి సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసిన ఎకరం భూమిని తన పేరిట ధరణిలో నమోదు చేయాలని అర్జీ అందజేశారు. చిల్పూరు మండలం వెంకటాద్రిపేటకు చెందిన ఆవుల వెంకటయ్య తన రెండెకరాల వ్యవసాయ భూమికి పట్టా పాస్ పుస్తకం ఇప్పించాలని అర్జీ సమర్పించారు. పాలకుర్తి మండలం గూడూరు గిరిజన సంక్షేమ గురుకులానికి చెందిన విద్యార్థులు నవ్య, భవాని, శిరీష సీఎం కప్ కుస్తీ (రెజ్లింగ్) పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనప్పటికీ, సంబంధిత క్రీడాశాఖ అధికారులు వారి పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడంతో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత కోల్పోయామని తెలిపారు. తమకు న్యాయం చేయాలని అదనపు కలెక్టర్‌కు అర్జీ అందజేశారు. రఘునాథపల్లి మండలం మేకలగట్టు జడ్పీహెచ్ఎస్‌లో సోషల్ స్టడీస్ ఉపాధ్యాయుడిని నియమించాలని గ్రామస్తులు అర్జీ సమర్పించారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలం శివునిపల్లికి చెందిన కత్తుల రాజు ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు సమయ పాలన పాటించేలా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. జనగామ పట్టణంలోని 12వ వార్డు కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి నాగరాజు వీవర్స్ కాలనీకి చెందిన ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ.5 లక్షల ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసినా ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో వారి పేర్లు గల్లంతయ్యాయని, బాధితులందరికీ న్యాయం చేయాలని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌కు అర్జీ సమర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ మాట్లాడుతూ అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే 80 శాతం పూర్తయిందని, మిగిలిన సర్వేను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో వసంత, కలెక్టరేట్ ఏవో మన్సూరీ, సీపీవో శ్రీనివాస్, డీపీవో స్వరూప, డీసీఎస్‌వో సరస్వతి, డీడబ్ల్యువో ఫ్లోరెన్స్, డీఏవో రామారావు నాయక్ పాల్గొన్నారు.

ఐదు రోజులు పత్తి కొనుగోళ్లు బంద్

జనగామ, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ) : జనగామ వ్యవసాయ మార్కెట్ పరిధిలో వరుసగా ఐదు రోజులు సీసీఐ పత్తి కొనుగోళ్లు బంద్ చేస్తున్నందున రైతులు గమనించాలని ప్రత్యేక శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా 2025 జనవరి 1న (బుధవారం), పత్తి మిల్లుల్లో పేరుకుపోయిన నిల్వలను తొలగించేందుకు వీలుగా గురు, శుక్రవారం సీసీఐ పత్తి కొనుగోలు చేయదన్నారు. శని ఆదివారం రోజుల్లో సాధారణ సెలవులు ప్రకటించామని తెలిపారు. జనవరి 6 నుంచి సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు యథావిధిగా పనిచేస్తాయని ఆయన పేర్కొన్నారు.

ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించాలి

నర్మెట, జనగామ రూరల్ సీఐలు అబ్బయ్య, శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి

నర్మెట/రఘునాథపల్లి, డిసెంబర్ 30: నూతన సంవత్సర వేడుకలను ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని పోలీసు అధికారులు ప్రజలను కోరారు. ఈ మేరకు నర్మెట సీఐ అబ్బయ్య, జనరగామ రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఆయా మండల కేంద్రాల్లో విలేకరులతో మాట్లాడారు. డిసెంబర్ 31న రాత్రి నిర్వహించే నూతన సంవత్సర వేడుకల్లో మద్యం సేవించి రోడ్లపై రాష్ డ్రైవింగ్ చేయొద్దని యువతకు సూచించారు. నర్మెట, బచ్చన్నపేట, తరిగొప్పుల మండలాల్లో పోలీసులు డ్రంక్ డ్రైవ్ తనిఖీలు చేపడుతారన్నారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. వేడుకల పేరుతో అల్లర్లు సృష్టిస్తే సహించేంది లేదన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు సూచించారు. నిబంధనలను అతిక్రమిస్తే డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. నర్మెటలో సీఐ వెంట ఎస్సైనైనాల నగేశ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అవసరార్థులను ఆదుకోవడం అభినందనీయం

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

జనగామ, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ) : సమాజంలోని అవసరార్థులను ఆదుకోవడానికి మనసు ప్రధానమని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలోని బాలాజీ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన లయన్స్ శీలా రీజియన్ మీట్ కలువల భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అవసరార్థులను ఆదుకోవడంలో మనసున్న మహనుభావులు లయన్స్ క్లబ్ సభ్యులన్నారు. లయన్స్ సంస్థ విశ్వవ్యాప్తంగా చేపట్టిన ఎనిమిది సేవా కార్యక్రమాల్లో మధుమేహం చెప్పుకోతగినదన్నారు. లయన్స్ క్లబ్‌లు మరింత శ్రద్ధతో పనిచేయాలని కోరారు. రీజియన్ చైర్మన్ భాస్కర్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రాంతంలోని లయన్స్ క్లబ్బులు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఉత్తమ క్లబ్ అవార్డు జనగామ డైమండ్స్, ఉత్తమ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు జనగామ ఆబాద్, ఉత్తమ అధ్యక్షుడిగా శివ రామకృష్ణ, కార్యదర్శిగా బాలకృష్ణ, కోశాధికారిగా పి.సురేశ్‌కుమార్, ఉత్తమ జోన్ చైర్మన్లుగా వేణుగోపాల్, శ్రీభాష్యం రఘు, లయన్ ఆఫ్ ది రీజియన్ అవార్డు రాజశేఖర్‌రెడ్డికి లభించాయి. బెస్ట్ డ్రెస్డ్ కపుల్ అవార్డు కలువల శశికాంత్ రెడ్డి-రెబెకా దంపతులకు, బెస్ట్ డ్రస్డ్ కబ్ అవార్డు భావనకు లభించాయి. ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు, పూర్వ రీజియన్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి, మల్టిపుల్ కౌన్సిల్ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వర్‌రావు, కౌన్సిల్ పూర్వ చైర్మన్ ప్రొఫెసర్ వంగాల గోపాలరెడ్డి, రీజియన్ చైర్మన్లు పెద్ది రేవతి, రాజిరెడ్డి, సురేశ్ కుమార్. రవీందర్‌రెడ్డి, ఆర్ వెంకట్‌రెడ్డి, వైస్ జిల్లా గవర్నర్లు డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, ఎన్ సుధాకర్‌రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు రాజేందర్ రెడ్డి, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, తమ్మెర లక్ష్మీ నరసింహరావు, ముచ్చా రాజిరెడ్డి, బిందు, రీజియన్ కార్యదర్శి కన్న శ్రీనివాస్, జిల్లా నాయకులు డా. డి. అజిత్ కుమార్, హరికిషన్ రెడ్డి, ఆర్ రమణారెడ్డి, పెద్ది వెంకటనారాయణ గౌడ్, వెంకట్‌రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ లవకుమార్‌రెడ్డి, పెండెం వేణుమాధవ్ రావు, రీజియన్ మీట్ కార్యదర్శి ఎం బుచ్చిరెడ్డి, కోశాధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, కోఆర్డినేటర్లు ప్రసాదరావు, రాఘవ రావు, జిల్లా అదనపు కార్యదర్శులు పబ్బ చంద్రశేఖర్, శ్రీరాం శ్రీనివాస్, కుర్రిముల యాదగిరి, గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, అల్లాడి ప్రభాకర్, నాగబండి రవీందర్, అశోక్, హోస్ట్ క్లబ్ ముత్తారం అధ్యక్షుడు బడికే సోమయ్య, కార్యదర్శి కునూ రి మధు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

అందరూ ఐక్యంగా నిలవాలి

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 30 : కుల, మతాలకు అతీతంగా ప్రతిఒక్కరూ కలిసిమెలిసి ఉండాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని నమిలిగొండలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. గ్రామంలోని దళితులు, గిరిజనులు వివక్షకు గురవుతున్నారా..! అని ఆయన అడిగి తెలుసుకున్నారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలంతా ఐక్యంగా నిలిచి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేశ్, ఆర్ఐ సతీశ్, పంచాయతీ కార్యదర్శి జేసుమణి పాల్గొన్నారు.

పీఆర్టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో కళావతి

జనగామ చౌరస్తా, డిసెంబర్ 30 : ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్టీయూ) ద్వారా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో పీఆర్టీయూ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీపాల్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ గత 53 ఏళ్లుగా ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక సమస్యలను పీఆర్టీయూ ఆధ్వర్యంలో పరిష్కరించామన్నారు. వచ్చే శాసన మండలి ఎన్నికల్లో తనను ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోల్ల మహిపాల్‌రెడ్డి, నూకల ఎల్లారెడ్డి, ఎలక్షన్ కోఆర్డినేటర్ అయిత నర్సింహులు, అంబటి అంజయ్య, గోలి తిరుపతిరెడ్డి, వంటేరు మహిపాల్‌రెడ్డి, బికోజీ, శ్రీనివాస్, జలీల్, అనిల్, సంతోశ్, మధుసూదన్, ఆంజనేయచారి, సంతోశ్, శ్రీధర్‌రెడ్డి, ప్రవీణ్, ప్రమోద్ రెడ్డి, సీతారాములు, శ్రీనివాస్, పరిపూర్ణచారి, వేణు, ఉమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంఈవో

దేవరుప్పుల : పీఆర్టీయూ నేతృత్వంలో ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈవో కళావతి ఆవిష్కరించారు. సోమవారం కామారెడ్డిగూడెంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించేలా ఉపాధ్యాయులు బోధించాలని కళావతి సూచించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు అంబటి అంజయ్య, ప్రధాన కార్యదర్శి గోలి తిరుపతిరెడ్డి, నాయకులు లక్ష్మణ్‌రావు, మెతుకు రాజు, ప్రవీణ్, పద్మావతి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో హనుమకొండ విజయకేతనం

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

జనగామ చౌరస్తా, డిసెంబర్ 30 : జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ స్కూల్ మైదానంలో నాలుగు రోజులుగా జరుగుతున్న 50వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాయ్స్ కబడ్డీ ఫైనల్ మ్యాచ్ విజేతగా హనుమకొండ జిల్లా జట్టు విజయకేతనం ఎగురవేసింది. సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో హనుమకొండ వర్సెస్ సంగారెడ్డి జిల్లాల క్రీడాకారులు హోరా హోరీగా తలపడ్డారు. మ్యాచ్ ఆద్యంతం రసవత్తరంగా కొనసాగింది. 48/39 పాయింట్ల తేడాతో హనుమకొండ జట్టు సంగారెడ్డిపై విజయం సాధించింది. రాష్ట్ర స్థాయిలో ప్రథమ విజేతగా హనుమకొండ గెలుపొందగా, ద్వితీయ సంగారెడ్డి, తృతీయ స్థానాల్లో నారాయణపేట్, నాగర్ కర్నూల్ జిల్లా జట్లు నిలిచాయి. ముఖ్య అతిథిగా స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, విశిష్ట అతిథిగా వరల్డ్ కబడ్డీ టెక్నికల్ కమిటీ చైర్మన్ కే జగదీశ్వర్ యాదవ్ హాజరై విజేతలకు ట్రోఫీలతో పాటు బహుమతులు ప్రదానం చేశారు. రాజయ్య మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో క్రీడాకారులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభకబర్చిన క్రీడాకారుల జట్టును వచ్చే నెల జనవరి 8 నుంచి 14 వరకు హరిద్వార్‌లో జరిగే జాతీయ కబడ్డీ క్రీడా పోటీలకు పంపుతామని నిర్వాహకులు తెలిపారు. కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి, జిల్లా చైర్మన్ పోగుల సారంగపాణి, అధ్యక్షుడు వై కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య యాదవ్, కోశాధికారి ఏదునూరి ఉప్పలయ్య, సంయుక్త కార్యదర్శి డాక్టర్ తోటకూరి వెంకటేశ్వర్లు యాదవ్, మెంబర్ మంద రమేశ్, పీడీ పోగుల నరేందర్ గౌడ్, పాలకుర్తి శ్రీకాంత్, సురేందర్ పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపునకు అనుమతి పేర మోసం

రూ.7 లక్షలు పోగొట్టుకున్న బాధితుడు

కొడకండ్ల, డిసెంబర్30 : ఫేస్‌బుక్‌లో వచ్చిన ప్రకటన చూసిన ఓ వ్యక్తి రూ.7 లక్షలు పోగొట్టుకున్ను ఉదంతం మండలంలోని హక్యతండాలో వెలుగు చూసింది. పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హక్యతండాకు చెందిన గుగులోత్ అశోక్‌కు ఇటీవల ఫేస్‌బుక్‌లో ఫర్టిలైజర్ ఇండియా పేరిట ప్రకటన వచ్చింది. ఫర్టిలైజర్ షాపు కావాలంటే రూ.7 లక్షలు చెల్లిస్తే లభిస్తుందని అందులో ఉంది. దీనిని నమ్మిన అశోక్ పలు దఫాలుగా మొత్తం డబ్బులు చెల్లించాడు. అయినా షాపు ఏర్పాటుకు అనుమతి రాకపోవడంతో మోసపోయానని గ్రహించి సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాజుకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేశామని సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. ఆన్‌లైన్ మోసాలను గమనించి ఎవరూ డబ్బులు చెల్లించొద్దని సూచించారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు జాబితా విడుదల

జనగామ చౌరస్తా/స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబర్ 30 : వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబంధించిన జనగామ జిల్లా తుది ఓటరు జాబితా విడుదల చేసిన ట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్ బాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఎదుట జాబితాను ఓటర్ల పరిశీలన కోసం ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. జిల్లా మొత్తం 921 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఇందులో పురుషులు 556, మహిళా ఓటర్లు 365 ఉన్నట్లు పేర్కొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబంధించిన ఓటరు జాబితాను ప్రచురించినట్లు స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలల ఎంఈవోలు, మండల పరిషత్, తహసీల్దార్ ఆఫీసుల్లో జాబితా అందుబాటులో ఉంటుందన్నారు. సంబంధిత పోలింగ్ కేంద్రాల్లోనూ వివరాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు.

పరిశీలిస్తున్న ఏడీఏ సుగుణ

మక్కజొన్నను పరిశీలించిన ఏడీఏ

చిల్పూరు, డిసెంబర్ 30 : మండంలోని రాజవరం శివారులోని ఉడుత రాజుకు చెందిన మక్కజొన్న పంటను సోమవారం ఏడీఏ వసంత సుగుణ సందర్శించారు. ఆమె మాట్లాడుతూ రైతులు ప్రతిసారి వరి సాగు చేయకుండా పంట మార్పిడి చేయాలన్నారు. మొగిపురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏఈవో వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

నిరసన ప్రదర్శనల్లో సీపీఎం నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్, దేవరుప్పులలో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

రఘునాథపల్లి/దేవరుప్పుల/స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబర్ 30: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ డిమాండ్ చేశారు. సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యకర్తలతో కలిసి నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. మహేందర్ మాట్లాడుతూ అంబేద్కర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం బీజేపీ అనుసరిస్తున్న మనువాద విధానానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొదల నాగరాజు, మైలారం వెంకాటేశ్వర్లు, కడారి ఐలయ్య, పొదల లవకుమార్, కడారి సుజాత, కడారి అంజనేయులు, సురేశ్ పాల్గొన్నారు. మరోవైపు దేవరుప్పుల మండల కేంద్రంలోనూ సీపీఎం నాయకులు నిరసన తెలిపారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సింగారపు రమేశ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డిరాజుల నారాయణ, నర్సమ్మ, యాదవ రెడ్డి, మాధవరెడ్డి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా స్టేషన్ ఘన్‌పూర్ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి సీపీఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు, మండల కార్యదర్శి మునిగెల రమేశ్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర మంత్రి అమిత్‌షా దూషించడాన్ని వివరించారు. జమిలి ఎన్నికల పేరుతో కొత్త నాటకానికి కేంద్రం తెరతీసిందన్నారు. నాయకులు కత్తుల రాజు, మంద మహేందర్, యార మోహన్, శాఖా కార్యదర్శులు నాయకులు వంగపండ్ల సోమయ్య, బూశెట్టి